క్లుప్తంగా

యోగాతో ఆరోగ్యానికి మేలు



యోగా వాక్ చేస్తున్న డాక్టర్, తదితరులు

గీసుకొండ : ప్రతిరోజూ యోగా చేయడం ఆరోగ్యానికి మేలని ఆయుష్ విభాగం జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ మైదం రాజు తెలిపారు. యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని ఎలుకుర్తి హవేలీలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు, సిబ్బంది మంగళవారం యోగా వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ రాజు అతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగా చేయడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రేవతి, డాక్టర్ కూరపాటి రమేశ్, యోగా మాస్టర్ బిలిశెట్టి కమలాకర్, పంచాయతీ కార్యదర్శి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాపుల్లో తనిఖీ



ఖానాపురం : మండలంలోని కొత్తూరు, ఇతర గ్రామాల్లోని పలు విత్తన షాపుల్లో మంగళవారం ఎస్సై రఘుపతి, ఏఓ శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విత్తనాల విక్రయంలో డీలర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని చెప్పారు. విత్తనాలను బ్లాక్ చేయొద్దన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లులను పంట కాలం ముగిసే వరకు భద్రుపర్చుకోవాలన్నారు.

స్కూళ్లకు పుస్తకాల పంపిణీ



పర్వతగిరి : మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం నుంచి అందిన పాఠ్యపుస్తకాలను సంబంధిత బాధ్యులకు ఎంఈఓ లింగారెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పాఠశాలల ప్రారంభానికి ముందే పుస్తకాలు అందినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సీసీఓ గారె జయరాజ్, సీఆర్పీలు దమిశెట్టి రజిత, భూక్య శ్రీనివాస్, సుధ తదితరులు పాల్గొన్నారు.

గోవులు సీజ్.. కేసు నమోదు



నర్సంపేట రూరల్ : గోశాలకు తరలించేందుకు అక్రమంగా ఇంట్లో బంధించిన గోవులను సీజ్ చేసి బాధ్యుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై అరుణ్ కుమార్ కథనం.. నర్సంపేటలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న అంకూస్ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇంట్లో ఆవులను, ఎద్దులను బంధించినట్టు సమాచారం అందడంతో భాంజీపేట పశు వైద్యాధికారి వింధ్యతో కలిసి పరిశీలించారు. 9 మూగజీవాలు కట్టేసి ఉండగా స్వాధీనం చేసుకుని గోశాలకు తరలించారు. అంకూస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బస్సు దిగుతుండగా గాయాలు

నర్సంపేట రూరల్ : బస్సు దిగుతుండగా ప్రయాణికుడికి గాయాలైన ఘటన స్థానిక బస్టాండ్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలా.. హనుమకొండకు చెందిన కేశబోయిన చంద్రశేఖర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మూలమలుపు వద్ద బస్సు దిగేందుకు యత్నించగా అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో ఆయన కాలుపై నుంచి బస్సు వెళ్లడంతో తీవ్ర గాయమైంది. ఆయన్ను ఆస్పత్రికి తరలించారు.

భూభారతితో భూముల రక్షణ

వర్ధన్నపేట : భూభారతి చట్టం ద్వారానే ప్రభుత్వ భూముల రక్షణ సాధ్యమని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎన్ఎస్ఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు హన్మకొండ సుధాకర్ తెలిపారు. పట్టణంలో రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకోబు, పట్టణ అధ్యక్షుడు మునిగాల అరుణ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల మిథున్, జిల్లా కార్యదర్శి బరిగల బాబు, తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాలు కల్పించాలి

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యావనరుల కార్యాలయంలో ఎంఈఓ కొర్ర సారయ్యకు మంగళవారం వినతపత్రం అందజేశారు. అనంతరం పార్థసారథి మాట్లాడారు. విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించడంతోపాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు బానోత్ వీరూ నాయక్, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చి‘వరి’ ధాన్యం కొనుగోలు చేసేనా..?

- ఆయకట్టులో కోత దశలో పంటలు
- ఇప్పటికే రెండు సెంటర్ల మూసివేత



ఖానాపురం శివారులో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట

ఖానాపురం : ధాన్యాగార కేంద్రంగా గుర్తింపు పొందిన పాకాల ఆయకట్టు రైతులు కష్టాలు తప్పడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట విక్రయానికి ఇబ్బంది పడుతున్నారు. ఓ వైపు వర్షాలు ఇబ్బంది పెడుతుండగా మరోవైపు మిల్లర్లు దోచుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పాకాల ఆయకట్టు కింద రైతులు 29 వేల 500 ఎకరాల్లో వరి సాగు చేశారు. వరికోతలు చివరి దశకు చేరుకున్నాయి. ఇంకా కొంత పంట మిగిలి ఉంది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతోపాటు పంట పొలాల్లో దిగబడటం వంటి సమస్యలతో పలువురు రైతులు వరి పంట ఆలస్యంగా సాగు చేశారు. ఆయకట్టు పరిధిలోని ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఖానాపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో 7, చెన్నారావుపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో 3, ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో 1, ఎంఏసీఎస్ ఆధ్వర్యంలో 9 కేంద్రాలను ఏర్పాటు చేయగా కొనుగోళ్లు చేపట్టారు. కొనుగోలు కేంద్రాల పరిధిలో ఇంకా ధాన్యపు రాశులు భారీగా ఉన్నాయి. కొనుగోళ్లను పూర్తి చేయడానికి అధికారులు చొరవ తీసుకుంటున్నారు. ఇప్పటికే మండలంలోని మంగళవారిపేట, బుధరావుపేటలోని కొనుగోలు కేంద్రాలు కొనుగోళ్లను నిలిపేశాయి. మిగతా వాటిల్లో ఈనెల 5వ తేదీలోపు పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలను మూసివేతను అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. కాగా ఇంకా కోత పూర్తి చేయని రైతుల పరిస్థితి ఏంటన్న సమస్య రైతు కుటుంబాలను వేదనకు గురి చేస్తోంది. మండలంలో ఇంకా సుమారు 50–100 ఎకరాల వరి పంటలు కోత దశలో ఉన్నాయి.

మరో వారం రోజుల్లో కోత



రెండెకరాల్లో వరి సాగు చేశా. మరో వారం రోజుల్లో కోత చేపడతా. ఇంకా పలువురి పంటలు కోత దశలో ఉన్నాయి. చివరి వరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి. కొనుగోలు కేంద్రాల మూసివేత చర్యలు చేపట్టొద్దు.

– బోడ పూలు, రైతు, ఖానాపురం

చివరి వరకు కొనుగోలు చేస్తాం



పాకాల ఆయకట్టు పరిధిలో చివరి వరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తాం. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తాం. మండలంలో ఇంకా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలు జరుగుతున్నాయి.

– బోగ శ్రీనివాస్, ఏఓ, ఖానాపురం

పంటల మార్పిడితో ప్రయోజనాలు

- సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రత్నకుమార్



మాట్లాడుతున్న శాస్త్రవేత్త రత్నకుమార్

నెక్కొండ : పంటల మార్పిడితో ప్రయోజనాలుంటాయని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.రత్నకుమార్ తెలిపారు. మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని చంద్రుగొండ, నెక్కొండ, బంజరుపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు పంటల యాజమాన్య పద్ధతులు, సాగులో పాటించాల్సిన మెళకువలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వర్షాధార పంటల సాగులో నీటిని సంరక్షించుకోవాలని చెప్పారు. వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమ వేసే ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. నర్సంపేట ఏడీఏ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, వరి పంటల్లో విత్తన శుద్ధి పాటించాలని చెప్పారు. స్వల్ప కాలిక విత్తనాల వినియోగంతో పంట దిగుబడి, సమయం ఆదా అవుతాయన్నారు. జీలుగా, పిల్లిపెసర పెంచి భూసారాన్ని పెంచుకోవాలని సూచించారు. మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ గణేశ్ మాట్లాడుతూ చేపల పెంపకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. చేపల పెంపకం, చేపల ఆధారిత ఉత్పత్తుల అవుట్లెట్ల ఏర్పాటులో సబ్సిడీ లభిస్తుందని వివరించారు. సమావేశంలో ఏఓ నాగరాజు, పశు వైద్యాధికారి మమత తదితరులు పాల్గొన్నారు.

వరికోత మిషన్ దగ్ధం



ఖానాపురం : అనుమానాస్పద స్థితిలో వరికోత మిషన్ దగ్ధమైన ఘటన పెద్దమ్మగడ్డ శివారులో చోటుచేసుకుంది. వివరాలిలా.. సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని నామవరం గ్రామానికి చెందిన పందిరి ఉపేందర్‌రెడ్డి తన వరికోత మిషన్‌ను మండలంలోని పాకాల ఆయకట్టు పరిధిలో వరిపంట కోయడానికి తీసుకొచ్చాడు. డ్రైవర్‌కు ఇటీవల వివాహం కుదరడంతో 4 రోజుల క్రితం పంట పొలాల వద్దే మిషన్ పెట్టి వెళ్లాడు. మంగళవారం మిషన్‌లో మంటలు చెలరేగడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది అయూబ్, రమేష్, అనిల్, రవి, శంకరయ్య చేరుకుని మంటలను ఆర్పివేశారు. దగ్ధమైన వరికోత మిషన్ విలువ రూ.9 లక్షల వరకు ఉంటుందని బాధితుడు ఉపేందర్‌రెడ్డి తెలిపారు. పోలీసులు సందర్శించి వివరాలు సేకరించారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి



గీసుకొండ : విత్తన సంచులు ఇస్తున్న శాస్త్రవేత్త



నల్లబెల్లి : విత్తనాలు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త



ఖానాపురం : విత్తనాలు అందిస్తున్న హరిబాబు

- శాస్త్రవేత్తలు సతీశ్ చంద్ర, సంధ్య కిశోర్

గీసుకొండ/సంగెం/నల్లబెల్లి/దుగ్గొండి/ఖానాపురం: నాణ్యమైన విత్తనాలు సాగు చేస్తేనే అధిక దిగుబడి వస్తుందని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్ఏఆర్ఎస్) శాస్త్రవేత్తలు డాక్టర్ సతీశ్ చంద్ర, సంధ్య కిశోర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. గీసుకొండ, సంగెం, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం మండలాల్లో ‘నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం’ కార్యక్రమంలో భాగంగా పలువురు రైతులకు డబ్ల్యూజీఎల్–44 (సిద్ధి) వరి, డబ్లూఆర్‌జీఈ–120 కంది విత్తనాలను మంగళవారం వారు పంపిణీ చేసి మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలతో పంటలు సాగు చేస్తే దిగుబడి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. తెలంగాణ సోన రకం వరి విత్తనాలను జులైలో మాత్రమే విత్తాలన్నారు. భూమిలో తగిన మోతాదులో తేమ ఉన్నప్పుడే, జులై 15న తర్వాత మాత్రమే ఆరుతడి పంటలు వేసుకోవాలని చెప్పారు. మేలైన పద్ధతిలో సాగు చేసి బెరుకులు రాకుండా చూడాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేస్తే తదుపరి సీజన్లలో అవసరమైన రైతులకు అందించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.ఆరుతడి పంటలైన కంది, పత్తి విత్తనాలను బోదిసాళ్ల పద్ధతిలో వేయాలని కోరారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఏఓలు యాకయ్య, హరిప్రసాద్ బాబు, మాధవి, బన్న రజిత, బోగ శ్రీనివాస్, ఏఈఓలు రజని, కావ్య, స్మిత, సంపత్, హన్మంతు, రాజేష్, విజయ్‌నాయక్, వైజయంతి, శ్రీకాంత్, వినూష, విశ్వభాను, శివకుమార్, నాగరాణి, ఆశాదీప్, రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగరాజు, నర్సింహనాయక్, హింగే రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, నాయకులు చాడ కొమురారెడ్డి, బీమగాని సౌజన్య, మాధవరెడ్డి, జనగాం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



పర్వతగిరి : మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న ఎంపీఓ పాక శ్రీనివాస్, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీఓ శేషాంజన్ స్వామిని ఎంపీడీఓ మాలోతు శంకర్‌నాయక్, ఉద్యోగులు మంగళవారం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎంపీడీఓ శంకర్ నాయక్ మాట్లాడారు. ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సుశీల్‌కుమార్, ఏపీఎం కృష్ణమూర్తి, కార్యాలయ సూపరింటెండెంట్ రూపేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

సంగెం : బీజేపీ మండల కమిటీని అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బండ్లోజు నర్సింహాచారి, లక్కలత, ఇటుకాల కరుణాకర్, బొల్లబోయిన కుమారస్వామి, ప్రధాన కార్యదర్శులుగా పైండ్ల శ్యామ్, గుండేటి పవన్ సాయి, కార్యదర్శులుగా గుగులోత్ అనిల్, నంద్యాల సతీశ్, దాసరి కుమారస్వామి, న్యాల రమేశ్, కోశాధికారిగా జక్కు అరుణ, కార్యవర్గ సభ్యులుగా గుగులోత్ వెంకటేశ్, రావులపల్లి అశోక్ కుమార్, కాసాని దూడయ్య, కట్టయ్య, బోళ్ల భిక్షపతి, బయ్యగాని ఎల్లాగౌడ్, గుర్రం సదయ్య, కాసం మల్లయ్య, కంటె కుమారస్వామి, బయ్య సారంగం, సింగిరెడ్డి కుమారస్వామి, కోయ సుబ్బారావు, బోనాల రాజు, గోనెల సూర్య, మండల రాజవీరు, జలిక అయిలయ్య, పరికి స్వామి, బుర్రి సుప్రియ, అనుముల రాజు, కాగితాల నర్సింహాచారి, బోనాల కొమురయ్య, ఎర్రబాక శ్రీను, ఉమారాణి, హన్మకొండ స్వామి, సింగారపు శ్రీలత ఎన్నికయ్యారని తెలిపారు.

గీసుకొండ : బీజేపీ మండల కమిటీని మండల అధ్యక్షుడు చొక్కం శ్రీనివాస్ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా కొంగర రవికుమార్, చల్ల రాజు, ఉపాధ్యక్షులుగా గట్ల రాణి, తుమ్మనపెల్లి శంకర్ రావు, మారిపూడి శ్రీనివాస్, కార్యదర్శులుగా కందికొండ ప్రదీప్, బొత్త సదానందం, మర్రి కుమార్, కంబాల శ్రీదేవి, కోశాధికారిగా కోట్ల తిరుపతిరెడ్డి నియమితులైనట్టు తెలిపారు.

రుణాలతో ఆర్థిక అభివృద్ధి

సంగెం : ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటేనే మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించగలరని ఏపీఎం కిషన్ తెలిపారు. గాయపు ఉమాదేవి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన శాంతి మండల సమాఖ్య 19వ వార్షిక మహాసభకు ఏపీఎం కిషన్ అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా పొదుపు చేయాలన్నారు. సహకార పద్ధతిలో 16 మహిళా డెయిరీ సొసైటీల ఏర్పాటుకు సహకారం అందించినట్టు వివరించారు. సమాఖ్య జమ, ఖర్చుల నివేదిక ప్రవేశపెట్టి రూ.6 లక్షల లాభంతో నడుస్తున్నదని ఆమోదించారు. మహాసభలో కార్యదర్శి కత్తి రాధిక, కోశాధికారి చీకటి రమ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యత పెంపునకు కృషి చేయాలి

- ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్



మాట్లాడుతున్న హెచ్ఎం అనిల్

వర్ధన్నపేట : అక్షరాస్యత పెంపునకు కృషి చేయాలని స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్ కోరారు. ‘టాస్–ఉల్లాస్’ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. టెన్త్, ఇంటర్ ఆపేసిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించే దిశగా అవగాహన కల్పించాలని సూచించారు. అక్షరాస్యత పెంపు లక్ష్యంగా ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందన్నారు. సమావేశంలో ఉర్దూ మీడియం స్కూల్ హెచ్ఎం సుల్తానా, మహిళా సంఘాల ఆర్పీలు సదా, ప్రేమలతరెడ్డి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

‘ఇందిరమ్మ’తో పేదల కల సాకారం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్



భూమిపూజ చేసి మాట్లాడుతున్న గోపాల్

నర్సంపేట : ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని శంకరంతండాలో భూక్య బాలుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు మంగళవారం ఆయన ముగ్గు పోసి భూమి పూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తోందని తెలిపారు. అర్హులందరికీ తప్పకుండా ఇళ్లు మంజూరవుతాయని చెప్పారు. ఎమ్మెల్యే సహకారంతో ఎక్కువ సంఖ్యలో ఇళ్లు సాధిస్తామని, నాలుగు విడతల్లో ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నల్ల శ్రీవాణి, హౌసింగ్ శాఖ ఏఈ భవ్య, పంచాయతీ కార్యదర్శులు ప్రమీల, నిట్టు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేశ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధుసూదన్‌రెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు హనుమ నాయక్, నాయకులు భూక్య సూర్యనాయక్, భూక్య భద్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.

బాలికల్లో చైతన్యానికి ప్రాధాన్యం

- రాష్ట్ర జెండర్ ప్రాజెక్టు డైరెక్టర్ జమున



సమావేశంలో మాట్లాడుతున్న జమున

నర్సంపేట : బాలికల్లో చైతన్యం కల్పించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర జెండర్ ప్రాజెక్టు డైరెక్టర్ జమున తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని జల్లిలో ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్స్ సరిత, లింగయ్య, జిల్లా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రేణుకాదేవితో కలిసి జమున మంగళవారం పర్యటించారు. స్నేహ సంఘాల ఏర్పాటు, నేర్చుకున్న విషయాలు, పిల్లల్లో అవగాహనపై ఆమె అధ్యయనం చేశారు. అనంతరం జమున మాట్లాడారు. విద్యతోపాటు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, పౌష్టికాహారం, సమానత్వం, రక్షణ, తదితర అంశాలపై బాలికలకు అవగాహన కల్పించి ఆత్మస్థైర్యాన్ని నింపడంతోపాటు భవిష్యత్‌లో సమాజంలో కీలక భూమిక పోషించే నాయకులను తయారు చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. అడిషనల్ డీఆర్‌డీఓ రేణుకదేవి మాట్లాడుతూ జిల్లాను స్నేహ సంఘాలు పైలట్ ప్రాజెక్టుగా చేపట్టినట్టు తెలిపారు. సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు ముక్కెర ఈశ్వర్, సుధాకర్, అశోక్, సీసీ మంజుల, ఆస్మా, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే ధ్యేయం



నర్సంపేట: సదస్సును పర్యవేక్షిస్తున్న తహసీల్దార్



నల్లబెల్లి : దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్



పర్వతగిరి: దరఖాస్తు తీసుకుంటున్న తహసీల్దార్



సంగెం : వెంకటాపూర్‌లో..

- సదస్సుల్లో తహసీల్దార్లు ఫణికుమార్, కృష్ణ

నర్సంపేట/నల్లబెల్లి/పర్వతగిరి/సంగెం/దుగ్గొండి : భూముల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తహసీల్దార్లు ఫణికుమార్, ముప్పు కృష్ణ, వెంకటస్వామి, రాజ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఉమారాణి తెలిపారు. చెన్నారావుపేట, నల్లబెల్లి, పర్వతగిరి, సంగెం, దుగ్గొండి మండలాల్లో మంగళవారం నిర్వహించిన సదస్సుల్లో వారు మాట్లాడారు. భూభారతి చట్టం ద్వారా రైతులు, ప్రజలు సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. చట్టంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జ్యోతి, డీటీలు కిరణ్‌కుమార్, శ్రీనివాస్, ఆర్ఐలు బాలాజీ, శారద, రాంబాబు, మల్లయ్య, కార్తీక్, గిర్దావర్ రషీద్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్లు



నర్సంపేట : లబ్ధిదారులతో రామానంద్

- టీపీసీసీ సభ్యుడు రామానంద్

నర్సంపేట : కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ తెలిపారు. పట్టణంలో పలువురు లబ్ధిదారులకు మంగళవారం ఆయన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే దళితులకు, పేదలకు భూములు పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ : లబ్ధిదారులతో రంజిత్‌రెడ్డి

మాట నిలబెట్టుకుంటున్నాం

నెక్కొండ : అధికారంలోకి వస్తే పేదల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కట్టుబడి ఉంటామన్న మాటను ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రెడ్లవాడ, పిట్టకాలుబోడు తండా, మహబూబ్ నాయక్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంగళవారం ఆయన మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్య తిరుమల్ చౌహాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూదిమెట్ల కొమురయ్య, రావుల మహిపాల్‌రెడ్డి, నాయకులు ఆవుల శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ స్కూళ్లల్లో చదివించాలి

- ఎంఈఓ కొర్ర సారయ్య



మాట్లాడుతున్న ఎంఈఓ సారయ్య

నర్సంపేట రూరల్ : ప్రజలు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఎంఈఓ కొర్ర సారయ్య ఆకాంక్షించారు. యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాతను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్యాబోధన అందుతోందన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతోపాటు నోట్‌బుక్స్, వర్క్ బుక్స్, ఏకరూప దుస్తులు అందించడమే కాకుండా పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు, కోశాధికారి రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.

కులస్తుల చొరవతో సమస్య పరిష్కారం

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి హవేలీలో మిట్టపెల్లి అరవింద్ సమస్య కులస్తుల చొరవతో మంగళవారం పరిష్కారమైంది. తన తండ్రికి సంబంధించిన ఆస్తి అప్పగించకుండా బాబాయిలు ఇబ్బంది పెడుతున్నారంటూ అరవింద్ చేపట్టిన దీక్ష మంగళవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడంతో అరవింద్ కులస్తులు సుమారు 50 మంది గ్రామస్తులతో కలిసి సమావేశమై సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. అరవింద్‌కు అతడి నానమ్మ రాజేశ్వరికి చెందిన ఇంటిని స్వాధీనం చేశారు. అరవింద్‌తోపాటు అతడి తల్లి స్వరూపను ఇంట్లోకి చేర్చి నిత్యావసర సరుకులు అందించి అండగా నిలిచారు. అలాగే నానమ్మ రాజేశ్వరి పేరిట ఉన్న ఆస్తి నుంచి అరవింద్‌కు రావాల్సిన మూడెకరాల్లో పత్తి సాగు చేసుకోవాలని సూచించారు. సమస్య ఎదురైతే అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అక్రమ రవాణాను అరికట్టాలి

నల్లబెల్లి : గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ కోరారు. ఆయన ఆధ్వర్యంలోని పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్యకు వినతిపత్రం అందజేసింది. అనంతరం వినయ్ మాట్లాడారు. గోవులను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, కోశాధికారి మురికి మనోహర్, నాయకులు వల్లె పర్వతాలు, కొండ్లె రమేశ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకత పాటించాలి

రాయపర్తి : ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో పారదర్శకత పాటించాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ కోరారు. ఆయన ఆధ్వర్యంలోని బృందం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కిషన్ నాయక్‌ను మంగళవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం కుమార్ మాట్లాడారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులను ఎంపిక చేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో బహిరంగంగా లాటరీ తీసి ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు కర్ర రవీందర్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

పర్వతగిరి : మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి తెలిపారు. మండలంలోని కల్లెడలో స్నేహ గ్రూప్ కిశోర బాలికలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మిషన్ శక్తి ప్రోగ్రాం సేవలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియాతో ప్రయోజనాలు–నష్టాలపై వివరించారు. బాలల హక్కులు, కౌమార బాలికల సాధికారత, నాయకత్వ లక్షణాలు, ఆపద సమయంలో వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. బాధితులు ఆపద సమయాల్లో 1098, 100, 181, 14567, 1930, 155326 నంబర్లకు ఫోన్ చేసి సాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ కాంతయ్య, వీఓఏ అధ్యక్షులు రజిత, సుజాత, వీఓఏ మహేశ్వర్, పంచాయతీ సెక్రటరీ మాధవ్, తదితరులు పాల్గొన్నారు.